రైల్వే స్థలాల బాధితులకు అండగా అఖిలపక్ష పార్టీల నాయకులు

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి సలాం సెంటర్, రామాలయం, రన్నింగ్ రూమ్, పోతురాజు గుడి, ముగ్గురోడ్డు, లంబాడీపేట ప్రాంతాల్లో రైల్వే స్థలాలలో నివాసం ఉండే పేదలకు సీపీఐ, సీపీఎం, వైసీపీ, టీడీపీ, జనసేన అఖిలపక్ష పార్టీలు అండగా నిలిచాయి. రైల్వే అధికారులు వస్తే ఎదుర్కో వటానికి తెల్ల వారుజాము 5 గంటలకు నుంచే వార్డులో అఖిలపక్ష పార్టీల నాయ కులు బాధిత ప్రాంతా లలో పర్యటించారు. అఖిలపక్ష పార్టీల నాయ కులు మాట్లాడుతూ బాధితులకు ఇక్కడే ఉండే విధంగా రెగ్యులైజేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవ డానికి ప్రయత్నిస్తామన్నారు. ఇళ్ళు కూల్చివేతకు రైల్వే సిబ్బంది వస్తే కలిసికట్టుగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సమస్య పరిష్కారానికి కచ్చితంగా కృషి చేస్తామని అన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీ నాయకులు ఈదులముడి దేవిడ్ రాజు, కంచర్ల కాశయ్య, మున్నంగి వివేకానందరెడ్డి, తుడిమెల్ల వెంకటయ్య, కళ్ళం రాజశేఖర్ రెడ్డి, దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి, ముదిగొండ ప్రకాష్, మేకా వెంకట్ రామిరెడ్డి, బూరగ వెంకటేశ్వర్లు, కళ్ళం రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేనేత భవన్ నిర్మాణ పనుల పరిశీలన

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి నియోజకవర్గంలో పాత బస్టాండ్ వద్ద నూతనంగా నిర్మాణం జరుగుతున్న చేనేతదారుల భవన్‌ను శనివారం ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గంజి చిరంజీవి పరిశీలించారు. సుమారు రూ.5.50 కోట్లతో 5 అంతస్తుల మేర 40 షాపులు నిర్మాణం జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ గంజి చిరంజీవి, మంగళగిరి నియోజకవర్గంలో ప్రాచీనమైన చేనేత కలను ప్రోత్సహిస్తూ, చేనేత కార్మికులకు ఆసరాగా నిలుస్తూ ఈ భవనాన్ని నిర్మించుకోవడం జరిగిందని అన్నారు. ఇప్పటికే దాదాపు పూర్తయి పోయిన ఈ భవన నిర్మాణం చివరి దశలో ఉందని తెలిపారు. మరికొద్ది రోజుల్లోనే యుద్ధప్రాతి పదికన పూర్తిచేసుకుని చేనేత వస్త్ర విక్రయదారులకు అంకితం చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని అభివృద్ధి నేడు జగన్‌మోహన్ రెడ్డి పాలనలో చూస్తున్నామన్నారు. నిర్మితమవుతున్న ఈ చేనేత భవన్ మంగళగిరి చేనేత ఉత్పత్తిదారుల కోసం మంగళగిరికే తలమానికం అని, మరికొద్ది రోజుల్లో అత్యాధునిక వసతులతో అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు.

చిన్నారులకు అన్నదానం

విశాలాంధ్ర-తాడేపల్లి : తెలుగు దేశం పార్టీ తాడేపల్లి మండల రూరల్ పార్టీ మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ జన్మదినం సందర్భంగా ఉండవల్లిలోని చిగురు అనాధ ఆశ్రమంలో యువ నాయకులు కొల్లి సురేష్ ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి కొమ్మారెడ్డి కిరణ్‌కి పలువురు టీడీపీ నేతలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కళ్ళం రాజశేఖర్ రెడ్డి, పఠాన్ కాశీం ఖాన్, దాసరి కృష్ణా, గుండిమెడ రమేష్, నల్లిబోయిన శ్రీను, చిగురుపాటి సుబ్బారావు, షేక్ నాగుల్, నామాతోటి రాంబాబు, గాదె బసివి రెడ్డి, అనూష తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆసరా చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-తాడికొండ : నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ బీఎస్ ఎస్‌వీ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం 1262 డ్వాక్రా సంఘాలకు ఆసరా పథకం కింద రూ.10.79 కోట్ల చెక్కులు పంపిణీ చేయనున్నట్లు ఏపీఎం ఆర్.సాంబశివరావు శనివారం తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రతిపాడు శాసనసభ్యులు, తాడి కొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేకతోటి సుచరిత, డీఆర్‌డీఏ పీడీ హాజరు కానున్నట్లు తెలిపారు. డ్వాక్రా మహిళలు సకాలంలో సమావేశానికి హాజరుకావాలని ఏపీఎం విజ్ఞప్తిచేశారు.

పట్టాదారు పాసుపుస్తకము సమర్పించాలనే నిబంధనను సడలించాలి

విశాలాంధ్ర-తెనాలి : మండల కేంద్రం దుగ్గిరాలలో దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ అగ్నిప్రమాద భాధిత పసుపు కౌలు రైతులు శనివారం తెనాలి సబ్‌కలెక్టర్ కార్యలయంలో సబ్‌కలెక్టర్ ప్రకార్‌జైనుకు తమ విన్నపములను వివరించి మెమోరాండం సమర్పించారు. అగ్నిప్రమాదంలో పసుపు పంట అంతా బుగ్గిపాలై విచార గ్రస్తులుగా ఉన్నామని వివరించారు. ప్రభుత్వం సహాయం చేస్తుందని దుగ్గిరాలలో సబ్‌కలెక్టర్ సంబంధింత అధికారులు సహాయం చేస్తామని చెప్పినందుకు అభినందనలు తెలియజేశారు. పాసుపుస్తకములు సమర్పించాలనే నిబంధనలను పెట్టారని కానీ చాలా మంది కౌలు దారుల దగ్గర పట్టాదారు పాసుపుస్తకములు లేవని, కనీసం కౌలు కార్డులు కూడా లేవని విన్నవించుకున్నారు. వెంటనే సదరు నిబంధనలను సడలించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఏపీ పసుపు రైతుల ఐక్య కార్యాచరణ కమిటి అధ్యక్షులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, రైతు సంఘ నాయకులు కొల్లి రంగారెడ్డి, బొల్లిముంత కృష్ణ పాల్గొన్నారు.

కాలనీకి మహర్దశ

విశాలాంధ్ర-తాడికొండ : స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న కాలనీకి మహర్దశ పట్టింది. 2005లో అప్పటి ఎమ్మెల్యే డొక్కా మాణిక్య వరప్రసాద్ 60 మందికిపైగా బీసీ, ఎస్సీలలో నిరు పేదలకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేశారు. అయితే సరైన మౌలిక వసతులు లేకపోవడంతో చాలామంది ఇళ్లను నిర్మించుకోలేకపోయారు. రాజధాని పుణ్యమా అంటూ 2014 నుంచి ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. తాత్కాలికంగా కరెంటు రహదారులు ఏర్పడ్డాయి. ఇల్లు నిర్మించుకున్న మౌలిక వసతులు లేకపోవడంతో కాలనీవాసులు అసౌకర్యానికి గురవుతున్నారు. జనవరి 30న ప్రత్తిపాడు శాసనసభ్యులు తాడికొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మేకతోటి సుచరిత కాలనీని సందర్శించారు. కాలనీ వాసులు తమ సమస్యలను ఏకరు పెట్టారు. శనివారం సర్పంచి తోకల సరోజినీ నరసింహారావు మండల ఉపాధ్యక్షులు రెడ్డి త్రివేణి, పలువురు వార్డు మెంబర్లు నాయకులు కాలనీ సందర్శించి పనులను ప్రారంభించారు. కాలనీలో రహదారులు సైడ్ డ్రమ్స్, వీధిలైట్లు, ట్రాన్స్ ఫార్మర్, మంచినీటి కుళాయిలు, గ్రీనరీ రానుంది.

రాష్ట్ర భవిష్యత్తును సర్వనాశనం చేసిన జగన్ రెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును జగన్ రెడ్డి సర్వనాశనం చేశాడని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ ఆరోపించారు. శనివారం అర్బన్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ప్రభాకర్ మాట్లాడారు. జగన్ రెడ్డి చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, రానున్న ఎన్నికల్లో వైసీపీని బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధం అయ్యారని పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలతో పాలన సాగిస్తున్న జగన్‌కు వచ్చే ఎన్నికల్లో పరాభవం తప్పదన్నారు. అధికార దాహంతో జగన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చ లేదన్నారు. టీడీపీ హయాంలో బీసీలు, కులవృత్తుల వారికి ఆదరణ పథకం ద్వారా విరివిగా లబ్ధిచేకూరిందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక బీసీలపై దాడులు చేసి అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.

బీజేపీని బలపరిచే పార్టీలను ఓడిద్దాం

– సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ పిలుపు

విశాలాంధ్ర-గుంటూరు : ఏపీకి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయకుండా రాజధాని నిర్మాణానికి ద్రోహం చేసిన నరేంద్ర మోదీని, బీజేపీని బలపరిచే పార్టీలను ఓడిద్దామని, దానికి ప్రజలు సమాయత్తం కావాలి సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గుంటూరు మల్లయ్య లింగం భవన్ నుంచి శనివారం వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఏపీకి ప్రత్యేక తరగతి హోదా ఇస్తానని, ఏపీ రాజధాని నిర్మాణానికి తన వంతు బాధ్యతగా ఢిల్లీని తలదన్నే రాజధానిని నిరిస్తానని బహిరంగ సభలలో పదేపదే చెప్పిన నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏరుదాటిన తరువాత తెప్ప తగలేసిన చందంగా హోదా హామీని విస్మరించారని అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి శంకు స్థాపన చేసి కూడా రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను వదిలేశారని విమర్శించారు. ఏపీకి ప్రత్యేక తరగతి హోదా, విభజన హామీల అమలు, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్రలకు ప్రత్యేక ప్యాకేజీ, విశాఖ రైల్వే జోన్, కడపలో స్టీల్ ఫ్యాక్టరీ నిర్మాణం తదితర అంశాలపై రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు మాట్లాడక పోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ప్రత్యేక హోదా 5 సంవత్సరాలు కాదు 10 సంవత్సరాలు ఇస్తామని, విభజన సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని సాక్షాత్తు తిరుపతి వెంకన్న సాక్షిగా ఇచ్చిన హామీలను సైతం అమలు జరపకుండా రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారని గుర్తుచేశారు. రాష్ట్రానికి అమరావతే ఏకైక రాజధాని అనే విషయాన్ని సైతం మోదీ, జగన్‌లు పలకపోవడం వారి కుట్రపూరిత ఆలో చనను తెలియజేస్తుందన్నారు. ఏపికి ప్రత్యేక తరగతి హోదా కోసం, విభజన హామీల సాధన కోసం నాటి నుంచి నేటి వరకు సీపీఐ, ఏపీకి ప్రత్యేక తరగతి హోదా, విభజన హామీల సాధన సమితిలో భాగస్వామిగా అనేక రూపాలలో పోరాటం నిర్వహించిందని గుర్తు చేశారు. పార్టీ కార్యదర్శి రామకృష్ణ జైలు జీవితాన్ని సైతం గడిపారని, అనేక మంది కార్య కర్తలు లాఠీ దెబ్బలు తిన్నారన్నారు. ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద గర్జించారని తెలియజేశారు. హోదా సాధన సమితి గాని సీపీఐ గాని ప్రత్యేక తరగతి హోదా కోసం మొక్కవోని దీక్షతో ముందుకు సాగుతున్నారని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం ఇంకా కొనసాగితే కార్పొరేట్ శక్తుల కబంధ హస్తాలలో మతోన్మాద గుప్పిట్లో భారత ఆర్థిక, పారిశ్రామిక రంగాలు ధ్వంసం అవుతాయని, అంబేద్కర్ రాజ్యాంగం అతలాకుతలం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశానికి తీరని అన్యాయం చేసిన మోదీని, మోదీకి అనుకూలంగా ఉండే పార్టీలను ఓడించి తీరాలని, దానికి ప్రజలు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.

షాడో కార్పొరేటర్ ఆగడాలను అరికట్టాలి

– జంగాల అజయ్‌కుమార్, కోట మాల్యాద్రి డిమాండ్

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు 26వ వార్డులో షాడో కార్పొరేటర్ బ్రహ్మారెడ్డి ఆగడాలను అరికట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, నగర కార్యదర్శి కోట మాల్యాద్రిలు పోలీసు అధికారులను కోరారు. వైసీపీ 26వ వార్డు కార్పొరేటర్ శ్యామల వెంకట రమణాదేవి భర్త బ్రహ్మారెడ్డి చౌడవరం శివారు చంద్రా రాజేశ్వరరావు నగర్‌లోని కోర్టులో పెండింగ్‌లో ఉన్న స్థలం ఆక్రమణకు పాల్పడుతుండగా అడ్డగించిన సీపీఐ నాయకులు నేనావత్ దేవానాయక్, కుమారుడు వాసు నాయక్, ఇతర కుటుంబ సభ్యులపై కత్తులు, రాళ్లతో దాడి చేశారు. జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, నగర కమిటీ సభ్యులు ఆకిటి అరుణ్‌కుమార్, విజయ్‌లు పరామర్శించారు. సీపీఐ నాయ కులపై జరిగిన దాడిని వారు తీవ్రంగా ఖండించారు. సీఆర్ నగర్‌లో ఇళ్లకు రిజిస్ట్రేషన్‌ల పేరుతో ఇంటికి రూ.300 వరకు వసూళ్లకు పాల్పడుతుంటే ఆ విషయాన్ని తహశీల్దార్ దృష్టికి తీసుకువెళ్ళగా స్పందించిన ఆయన మైక్ ప్రచారం చేసి రిజిస్ట్రేషన్లకు ఎవ్వరికి డబ్బులు చెల్లించవద్దని అక్రమ వసూ ళ్లను అడ్డుకున్న విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తుచేశారు. ఈ ప్రాంతంలోని చెరువులో మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని, గంజాయి, అక్రమ మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని వీటిపై నూతన ఎస్పీ దృష్టి సారించి సీఆర్ నగర్‌లో శాంతిభద్రతలు నెలకొల్పేలా చర్యలు తీసుకో వాలని కోరారు. బాధితులు గుంటూరు సమగ్ర వైద్యశాలలో వైద్యం పొంది రాత్రి ఒంటి గంటకు డిశ్చార్జ్ అయ్యారని, శనివారం కూడా వైద్యానికి రాగా డాక్టర్లు వైద్యం అవుట్ పేషెంట్‌గా నమోదు చేసి మందులు ఇచ్చి పంపించడం జరిగిందన్నారు. ఈ చర్యలను సీపీఐ ఖండిస్తుందని అన్నారు.

చేరెడ్డి సుబ్బారావుకు నివాళులర్పించిన ఏఐటీయూసీ, సీపీఐ

విశాలాంధ్ర-గుంటూరు : నగర ముఠా కార్మిక సంఘం, ఏఐటీయూసీ నగర కమిటీ సభ్యులు, ముఠా మేస్త్రి చేరెడ్డి సుబ్బారావు శనివారం తెల్లవారుజామున అకాల మరణం చెందారు. చేరెడ్డి సుబ్బారావు నగర ముఠా కార్మిక సంఘం, ఏఐటీయూసీ, సీపీఐ కార్యక్రమాల్లో ఎంతో చురుగ్గా పాల్గొనే కార్యకర్త. ముఠామేస్త్రిగా అనేక బాధ్యతలను ఆయన నిర్వర్తించారు. నగర ముఠా కార్మిక సంఘం అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు అందించిన వ్యక్తి సుబ్బారావు అని ముఠా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చల్లా చిన్న ఆంజనేయులు తెలిపారు. స్థానిక బ్రాడీపేటలో గల ఆయన నివాసం వద్ద సుబ్బారావు భౌతికకాయానికి సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు, నగర గౌరవాధ్యక్షులు జి.సురేష్ బాబు, సీనియర్ నాయకులు అమ్మిశెట్టి శివ, నగర అధ్యక్ష, కార్యదర్శులు రావుల అంజిబాబు, ఆకిటి అరుణ్ కుమార్, నగర ముఠా కార్మిక సంఘం ముఠామేస్త్రిలు, కమిటీ సభ్యులు తదితరులు నివాళులర్పించారు. వారి మరణానికి చింతిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సుబ్బారావు మరణ వార్త తెలుసుకున్న సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు జాతీయ సమితి సమావేశంలో హైదరాబాద్ ఉన్న నేపథ్యంలో వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఘనంగా సాయిబాబా మందిర వార్షికోత్సవం

విశాలాంధ్ర-మంగళగిరి : దక్షిణాది ప్రసిద్ధిగాంచిన భగవాన్ శ్రీ సత్య శిరిడి సాయిబాబా మందిరం 18వ వార్షికోత్సవం ఆలయ కమిటీ ఛైర్మన్ పాతూరి నాగభూషణం ఘనంగా నిర్వ హించారు. మంగళగిరి మండలంలోని పెద్దబడ్డలపూడి గ్రామంలో శ్రీ సత్య శిరిడి సాయిబాబా మందిర 18వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఉదయం 5 గంటల నుంచి స్వామివారికి పాలాభిషేకంతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రామినేని ఫౌండేషన్ ఛైర్మన్ ధర్మ ప్రచారక్ ఆధ్వర్యంలో అన్నాభిషేకం నిర్వహించారు. అనంతరం వేల సంఖ్యలో వచ్చిన భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వినోదాన్ని అందించే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. సాయిబాబా మందిరం ఆవరణ మొత్తం వచ్చిన భక్తులతో కిక్కిరిసిపోయింది. పెద్దవడ్ల పూడి గ్రామం మొత్తం దేశవిదేశాల నుంచి వచ్చిన భక్తులతో నిండిపోయింది. రాష్ట్ర ప్రజలే కాకుండా వివిధ దేశాల నుంచి భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, మాజీ మంత్రులు కన్నా లక్ష్మీనారాయణ, ప్రత్తిపాటి పుల్లారావు, సిసోడియా, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, టొబాకో బోర్డు ఛైర్మన్ యశ్వంత్, ఐలాపురం రాజా, మంగళగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ గంజి చిరంజీవి, బ్రహ్మపదం శ్రీ కృష్ణమాచార్య స్వామీజీ, పోటిబండ్ల రామకృష్ణ, లంక దినకర్ తదితరులు పాల్గొని బాబా వారి ఆశీస్సులు పొందారు. మహోన్నతమైన స్వామివారి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన భక్తులందరికీ ఆలయ కమిటీ ఛైర్మన్ పాతూరి నాగభూషణం ధన్యవాదాలు తెలియజేశారు.

కేంద్ర పశు సంవర్ధక శాఖ మంత్రిని కలిసిన జాస్తీ వీరాంజనేయులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : న్యూఢిల్లీలోని కేంద్ర పశు సంవర్ధకశాఖ, మత్స్యకార శాఖ మంత్రి పరుషోత్తం రూపాలను ఆయన నివాసంలో అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలుపై చర్చించారు. కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల ఇటీవల ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన సందర్భంగా పలు ప్రాజెక్టులకు శంఖుస్థాపన చేశారు. అలాగే ప్రాజెక్టులకు నిధులు వచ్చేలా కృషి చేస్తానని తెలిపినందుకు జాస్తి వీరాంజనేయులు పురుషోత్తం రూపాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే శంకర్ భాయ్ మంగ్లీ వర్లీ, అనిల్ షా, విశాల్ పాండే అభినవ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండిచెయ్యి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో మరోసారి రాష్ట్రానికి మొండిచెయ్యి చూపారని అవగాహన సంస్థ కార్య దర్శి కొండా శివరామిరెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు శనివారం స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేక హోదా, అమరావతి రాజధానికి నిధులు, విభజన హామీల అమలు, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగంలో కొనసాగించే విషయం, పోలవరం నిర్వా సితులకు పునరావాసం, కడప ఉక్కు ఫ్యాక్టరీ వంటి ముఖ్యాంశాలు లేకపోవటం మరోసారి ఆంధ్రప్రదేశ్ ప్రజలను వంచించడ మేనని అన్నారు. రాష్ట్రం నుంచి జీఎస్టీ వసూళ్ళు పెరిగినా రాష్ట్రం వాటా మాత్రం పెరగలేదని, అయినప్పటికీ రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు కేంద్ర బడ్జెట్‌ను శ్లాఘించటం దారుణమని దుయ్యబట్టారు. కేంద్రం చేస్తున్న అన్యాయానికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలు ఐక్యంగా రాజకీయాలకు అతీతంగా ఉద్యమించాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తున్నట్లు కొండా శివరామిరెడ్డి పేర్కొన్నారు.

మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్థానిక కలెక్టరేట్ లోని లుంబిని పార్కులో బొమ్మిదాల భానుమూర్తి ట్రస్ట్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి శనివారం రాత్రి ఆవిష్కరించారు. లుంబిని వనం ప్రాంగణంలో మహాత్మా గాంధీ విగ్రహ ఏర్పాటుకు సహకరించిన బొమ్మిదాల భానుమూర్తి ట్రస్ట్ వారిని కలెక్టర్ దుస్సాలువాతో సన్మానించారు. సంయుక్త కలెక్టర్ రాజాకుమారి, డీఆర్ఓ చంద్రశేఖరరావు, ఆర్డీఓ శ్రీఖర్, ఎస్ఈ పంచాయితీ రాజ్ బ్రహ్మయ్య, డ్వామా పీడీ వెంకట శివరామి రెడ్డి , ఆర్ఎం ఆర్టీసీ ఎం.రవికాంత్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల పథకం క్రింద లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ ను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం కలక్టరేట్ నుండి సబ్ కలెక్టర్, ఆర్డీఓ, యంపీడీఓలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులతో ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్, డా.వైయస్సార్ ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ, కుల గణన అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 27వ తేది నుండి గ్రామ, వార్డు సచివాలయాల్లో ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ రాష్ట్ర వ్యాప్తంగా మొదలు అయిందని తెలిపారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఫిబ్రవరి 9 నాటికి పూర్తి చేయాలన్నారు. పేదలందరికీ ఇళ్ల పథకం క్రింద ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి జిల్లాలో 1,46,280 మంది లబ్ధిదారులను మ్యాపింగ్ చేయవలసి వుండగా 1,36,044 మందిని మ్యాపింగ్ చేయడం జరిగిందని, 10,236 మందిని మ్యాపి ంగ్ చేయవలసి వుందని తెలిపారు. బయోమెట్రిక్ ఆధారంగా రిజిస్ట్రేషన్లు చేపట్టాలని, సర్వే, ప్లాట్ నెంబర్లు, పేర్లు వివరాల నమోదులో తప్పులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు ఆయా మండలాల్లో ప్రభుత్వం పంపిణీ చేసిన ఇళ్ల పట్టాల డేటా, లబ్ధిదారుల వివరాలు వారికి కేటాయించిన ప్లాట్లు తది తర అంశాలను పరిశీలించి రిజిస్ట్రేషన్ చేపట్టాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సంయుక్త కలెక్టర్ రాజాకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, ఆర్డీఓ శ్రీఖర్, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

కామ్రేడ్ రవికు నివాళులు : సీపీఐ

విశాలాంధ్ర-గుంటూరు : ఓబులనాయుడు పాలెంలో నివసిస్తూ చంద్ర రాజేశ్వరరావు నగర్ రెండవ బ్లాక్ సీపీఐ కార్యదర్శిగా, గుంటూరు సీపీఐ నగర సమితి సభ్యులుగా ఉన్న కామ్రేడ్ రవి ప్రమాదానికి గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. రవికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, నగర కార్యదర్శి కోట మాల్యాద్రిలు కామ్రేడ్ రవి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. నగర నాయకులు నూతలపాటి చిన్న, సీఆర్ నగర్ నాయకులు దేవానాయక్, బాబు, బోసు, మేరీ తదితరులు నివాళులర్పించారు.

మెగా డీఎస్సీ కాదు... దగా డీఎస్సీ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వదిలింది మెగా డీఎస్సీ కాదు...దగా డీఎస్సీ అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర (నానీ) పేర్కొన్నారు. శనివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ పోస్టులు 50,892 ఖాళీలుంటే, 6,100 పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగుల్ని వంచించడమేనని అన్నారు. ఎన్నికల్ని దృష్టిలో పెట్టుకొనే డీఎస్సీ పేరుతో జగన్ రెడ్డి కొత్త డ్రామాకు తెర తీశారన్నారు. దేశవ్యాప్తంగా 11శాతం నిరుద్యోగం ఉంటే ఏపీలో 24 శాతం ఉంది. టీడీపీ పాలనలో ఏపీ పెట్టుబడుల్లో ప్రథమ స్థానంలో ఉంటే నేడు గంజాయి రవాణాలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. ముఖ్యమంత్రి సభ కోసం జనాలను తరలించేందుకు బస్సులు కావాలనే ఉద్దేశంతో పరీక్షను వాయిదా వేయడం దుర్మార్గమని అన్నారు.

ఉర్దూ ప్రాథమిక పాఠశాలలను తనిఖీ : డీఐ ఖాసీం

విశాలాంధ్ర-తుళ్ళూరు : మండలంలోని తుళ్ళూరు, రాయపూడి, పెద్దపరిమి గ్రామాలలోని మండల పరిషత్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలను ఉర్దూ పాఠశాలల డీఐ ఎండీ ఖాసిం శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల ఫార్మేటివ్ పరీక్షా పత్రా లను పరిశీలించారు. తుళ్లూరు మండల విద్యాశాఖ అధికారి రాజశేఖర్‌తో కలిసి పెద్ద పరిమి పాఠశాలలో పరీక్షల్లో అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి వారితోపాటు సెల్ఫీ దిగారు. ఉర్దూ మాధ్యమంలో చదువుకోవడం వల్ల పలు ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. నాడు-నేడు, అమ్మఒడి వంటి పలు పథకాలతో ప్రభుత్వ పాఠశాలలు కళకళలాడుతున్నాయని, తల్లిదండ్రులు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు ఉపయోగించుకొని తమ పిల్లల భవిష్య త్తుకు బంగారు బాట వేయాలని అన్నారు. ఉపాధ్యాయులు నిబంధనల ప్రకారం ఫార్మేటివ్ పరీక్ష మార్కులను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఖాసిం, అర్షతుల్లా పాల్గొన్నారు.

టాపర్‌గా నిలిచిన విజ్ఞాన్ నిరులా విద్యార్థి

విశాలాంధ్ర-గుంటూరు : 2019-23 విద్యా సంవత్సరంలో జేఎన్‌టీయూకే యూనివర్సిటీ పరిధిలోని అన్ని కళాశాలల వారిగా సీఎస్ఈ విభాగంలో ఎస్సీ, ఎస్టీ విభాగంలో తమ కళాశాలకు చెందిన నరిమళ్ల నిర్మలా రాణి టాపర్‌గా నిలిచిందని విజ్ఞాన్ నిరులా మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాతూరి రాధిక వెల్లడించారు. శనివారం గుంటూరు, పలకలూరు రోడ్డు లోని కళాశాల ప్రాంగణంలో రాణిని అభినందించారు. ప్రతి ఏటా అత్యు త్తమ ప్రతిభ కనబరిచి టాపర్ మార్కులతో రాణి రాణించిందని ప్రిన్సిపాల్ వెల్లడిం చారు. టాపర్‌గా నిలిచిన రాణికి యూనివర్సిటీ తరుఫున ప్రొఫెసర్ సిహెచ్ సత్య నారాయణ(లేటు) ఎండోమెంట్ నగదు బహుమతి లభించిందని పేర్కొన్నారు. రాణికి విజ్ఞాన్ సంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య, ఉపాధ్యక్షుడు లావు శ్రీకృష్ణ దేవరాయులు, సీఎస్ఈ విభాగాధిపతి వి.లక్ష్మణ్, అధ్యాపక సిబ్బంది అభినందనలు తెలిపారు.

డాక్టర్ ఉమా శంకర్‌కు 'ఐఎస్ఏఆర్ అప్రిసియేషన్ అవార్డు-2024'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భువనేశ్వర్‌లో శుక్రవారం జరిగిన ఇండియన్ సొసైటీ ఆఫ్ అసిస్టెడ్ రిప్రొడక్షన్-2024(ఐఎస్ఏఆర్)అవార్డుల కార్యక్రమంలో ఐవీఎఫ్, ఇన్‌ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ ఇండియన్ సొసైటీ ఆఫ్ అసిస్టెడ్ రిప్రొడక్షన్-2024(ఐఎస్ఏఆర్)అవార్డును అందుకున్నారు. గత 15 సంవత్సరాలుగా ఐవీఎఫ్, ఇన్‌ఫెర్టిలిటీ పేషంట్లకు అందించిన సేవలకు గానూ ఐఎస్ఏఆర్ అధ్యక్షులు డాక్టర్ నందిత పల్షెకర్, సెక్రటరీ డాక్టర్ సుజాతకర్‌లు డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ ఈ అవార్డును అందజేశారు. సంతానం లేని దంపతుల కోసం డాక్టర్ ఉమా శంకర్ వైద్య శిబిరాలు నిర్వహించడంతో పాటు ఆరోగ్యకర సంతానం కోసం సహజ పద్ధతిలో జరిగే విధి విధానాలుపై అవగాహన కల్పిస్తున్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

ఏఎన్‌యూలో ఈవీఎంల భద్రత, కౌంటింగ్ ఏర్పాట్లు పరిశీలన : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు : రానున్న సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో జిల్లాలోని ఏడు శాసన సభ నియోజకవర్గాలకు, ఒక పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఓటింగ్ అనంతరం ఈవీఎంల భద్రత, కౌంటింగ్ ఏర్పాట్లకై ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లోని పలు విభాగాల గదులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, గుంటూరు నగర కమిషనర్ కీర్తి చేకూరితో కలసి శనివారం పరిశీలించారు. ఓటింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను భద్రపరచేందుకు, కౌంటింగ్ రోజున ఓట్ల లెక్కింపుపై ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీ రింగ్, ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్, బి ఆర్కాలజీ బ్లాకులను కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ఈవీఎంల రిసెప్షన్ కౌంటర్ల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారు లకు సూచించారు. తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, స్పెషల్ కలెక్టర్లు కె.స్వాతి, రవీంద్రరావు, ఆర్డీఓ పి.శ్రీఖర్, ప్రాజెక్టు డైరెక్టర్లు డీఆర్డీఏ, హౌసింగ్ హరిహర నాథ్, వేణుగోపాల్, ఏడీ సర్వే నాగశేషు, మండల తహశీల్దార్లు పాల్గొన్నారు.

విద్యార్థులే నవ సమాజ నిర్మాతలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : విద్యార్థులే నవ సమాజ నిర్మాతలు అని మనసా వాచా కర్మణా త్రికరణ శుద్ధిగా నమ్మిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య అన్నారు. విద్యార్థుల ఉన్నతికి నిస్వార్థంగా శ్రమిస్తున్న సీఎం జగన్‌కు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమని ఆయన తెలిపారు. ఈ మేరకు శనివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య నాయకత్వంలో గుంటూరు నుంచి భారీ సంఖ్యలో విద్యార్థులు ఏలూరులో జరిగిన సిద్ధం సభలో జగనన్నకు జేజేలు పలికేందుకు బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా పానుగంటి చైతన్య మాట్లాడుతూ విప్లవాత్మక సంస్కరణలతో విద్యా వ్యవస్థలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ సరికొత్త అధ్యాయానికి సీఎం వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారన్నారు. విద్యానంతరం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుపరచడం తమకు మాత్రమే లభించిన అరుదైన వరంగా భావిస్తున్నట్లు చైతన్య పేర్కొన్నారు. ఈ ర్యాలీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు వినోద్, రీజనల్ కో-ఆర్డినేటర్ విఠల్, గంటి, రవి, బాజీ, జగదీష్, వలి, బంటి, మహేష్, అజయ్ పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తులతో సమానంగా సలహాదారుడి వేతనమా?

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్ర క్యాబినెట్ మంత్రి నెలవారీ బేసిక్ పే రూ.14 వేలు, కానీ ముఖ్యమంత్రికి జగన్ ప్రసంగం రాసి కమ్యూనికేషన్స్ సలహాదారుడి నెలవారీ వేతనం సరాసరి రూ.2 లక్షలు. ప్రజా ధనంతో నిర్వహించే బహిరంగ సభల్లో ప్రతిపక్షాలను తిట్టించడమే వీరి పని. వీరి వేతనం హైకోర్టు న్యాయమూర్తులు నెలవారీ వేతనంతో దాదాపు సమానం అని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. కేబినెట్ హోదా కల్పించి, ఆయనిచ్చే సలహాలు అద్భుతంగా ఉన్నాయంటూ ప్రత్యేకంగా జీవో జారీ చేసి మరీ వేతనం పెంచడం వైసీపీ ప్రభుత్వ పనితీరు ఏ విధంగా ఉందో వెల్లడిస్తోందన్నారు. ఆ జీవోలో వేతనం పెంపు గత తేదీ నుంచి వర్తిస్తుంది అంటూ చెప్పి రూ.26 లక్షలు చెల్లించారని తెలిపారు. వేతనంతోపాటు కార్యాలయ నిర్వహణ, కంప్యూటర్లు, సిబ్బంది జీతభత్యాలు, ఇతర అలవెన్సులు దీనికి అదనం అన్నారు. శనివారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ప్రజాధనం నుంచి ఇబ్బడిముబ్బడిగా సలహాదారులకు సొమ్ము వెచ్చించిన ప్రభుత్వం ఏ పద్దు కింది? ఏ ఖాతా కింది? వాటిని చెల్లించిందో బయట పెట్టాలన్నారు. ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తోన్న సలహాదారుడి తాడేపల్లి ప్రాంతంలో ఉన్న కార్యాలయం ఎంత భారీగా ఉంటు ందో విలేకరులకు తెలుసు. దాని నిర్వహణకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిధులను వెచ్చించడం నిజం కాదా? అలాగే మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిధులను సలహాదారుల కోసం వాడుతున్నది నిజం కాదా? దీనిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సలహాదారుల నియామకమే పెద్ద రహస్య ప్రహసనంగా మారితే వారికి కల్పించే అదనపు సౌకర్యాలు, వసతులు మరింత విస్తుగొలిపేలా ఉన్నాయన్నారు. యువత కోసం ఖర్చు చేయాల్సిన స్కిల్ డెవలప్‌మెంట్ నిధులను తాడేపల్లిలోని ఓ సలహాదారుడి కార్యాలయం నిర్వహణకు వినియోగించడం దారుణమన్నారు. 20 మందిని క్యాబినెట్ హోదా తో ప్రత్యేక సలహాదారులుగా నియమించుకు న్నారు. సమావేశంలో ముత్తా శశిధర్, బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, గాదె వెంకటేశ్వరరావు, కళ్యాణం శివశ్రీనివాస్, చిల్లపల్లి శ్రీనివాస్, పోతిన వెంకట మహేష్, నేరెళ్ల సురేష్, అమ్మిశెట్టి వాసు, మండలి రాజేష్, డాక్టర్ గౌతమ్ రాజ్, అక్కల గాంధీ, బేతపూడి విజయ్ శేఖర్, తలాటం సత్య పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు మేము భరోసాగా ఉంటాం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నియోజక వర్గంలో ఎటువంటి సమస్యలు ఉన్నా నేనున్నానంటూ ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు భరోసా ఇస్తేనే మా కుటుంబానికి రెండు దఫాలుగా అధికారాన్ని ఇచ్చారన్న సంగతిని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో 3వ సారి తన కుమార్తె నూరి ఫాతిమాను గెలిపించాలని ఆకాంక్షించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం పాత గుంటూరు మణి హోటల్ సెంటర్, స్వామి గుడి మెయిన్ రోడ్డు బాలాజీ నగర్ వరకు 'ఎన్నికలకు మేమూ సిద్ధం' అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్య క్రమం జన సందోహం నడుమ కొనసాగింది. రానున్న ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గం నుంచి తనను గెలిపించాలని నూరి ఫాతిమా కోరారు. కార్యక్రమంలో వైస్సార్‌సీపీ తూర్పు నియోజక వర్గ కార్పోరేటర్లు, వివిధ శాఖల ఛైర్మన్లు, డైరెక్టర్లు, పాల్గొన్నారు.

32వ వార్డులో ఇళ్ళపట్టాల పంపిణీ

విశాలాంధ్ర-తెనాలి : పట్టణంలోని 32వ వార్డులో శనివారం ఇళ్ళపట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. గతంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానికంగా ఎన్నో సంవత్సరాలుగా నివాసముంటున్న ఇళ్ళు లేని వారు తమకు ఇళ్ళపట్టాలు ఇప్పించమని పెట్టుకున్న అర్జీలు పరిశీలించి అర్హులైన వారికి తెనాలి నియోజకవర్గ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ఇళ్ళపట్టాలు అందజేశారు. ఎమ్మెల్యే అధికా రులతో చర్చించి ఇంకా ఎవరైనా అర్హులైన పేదలకు ఇళ్ళపట్టాలు అందక పోతే అర్జీలు పెట్టుకో వాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ప్రభు త్వం పేదలకు ఎల్లవేళలా అండ దండలుగా నిలుస్తుందని, ప్రజల అవస రాలు తెలుసుకొని మసలుకుం టుందని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **THRUTH THANGIRALA** (Old Name), W/o. THANGIRALA KRUPARAO, R/o. Door No. 201, Srija Nilayam, Vijaya Durga Nagar, 3rd Line, Near Hosanna Mandir, Gorantla, Guntur, Guntur District - 522034, Andhra Pradesh, have changed my name to **THANGIRALA RUTTHUMMA**. Hereafter my name is known as **THANGIRALA RUTTHUMMA**.

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

ఎంపీపీగా ప్రమాణస్వీకారం చేసిన సావిత్రిఅల్లయ్య

విశాలాంధ్ర-కారంపూడి: మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడుగా బొమ్మిన సావిత్రిఅల్లయ్య మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ప్రమాణస్వీకారం నిర్వహించారు. పదవి ఒప్పంద ప్రాతిపదికన మేకల శారద శ్రీనివాసరెడ్డి రాజీనామా చేయగా ఉపఎంపీపీగా ఉన్న బొమ్మిన సావిత్రి అల్లయ్య ఎంపీపీగా ప్రమాణస్వీకారం చేశారు. ఎమ్మెల్యే పిన్నెల్లి నరమాలపాడు గ్రామానికి చెందిన 18 మందికి 25.57 ఎకరాలకు డీకె పట్టాలు పంపిణీ చేశారు. 4వ విడత వైయస్ఆర్ ఆసరా పథకం ద్వారా 945 డ్వాక్రా సంఘాలలోని 9459 సభ్యులకు రూ. 6,94 కోట్లు చెక్కును పంపిణీ చేశారు.

12న జరిగే అప్రెంటీస్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-మాచర్ల : స్థానిక ఆర్.ఐ.టీ.ఐ కళాశాలలో ఈనెల 12న జరగనున్న మెగా అప్రెంటిస్ మేళాను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, పల్నాడు జిల్లా కన్వీనర్ ఆర్.ఐ.టీ.ఐ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్.ఎస్.వి ప్రసాద్ బాబు తెలిపారు. శుక్రవారం ప్రసాద్ బాబు మాట్లాడుతూ సంవత్సరం లేదా రెండు సంవత్సరాల పాటు ఏదైనా ఐటీఐ కోర్స్ పూర్తిచేసిన విద్యార్థులు జాబ్ మేళాకు హాజరు కావచ్చునన్నారు. మేళాకు వివిధ రకాల కంపెనీల ప్రముఖులు హాజరు కానున్నారన్నారు. అన్ని ట్రేడులలో శిక్షణ పొందిన విద్యార్థులు జాబ్ మేళాకు హాజరు కావచ్చని, ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే మేళా కార్యక్రమానికి అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చీరలకు బహిరంగ వేలం పాట ద్వారా రూ.4.46 లక్షల ఆదాయం

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో భక్తులు అమ్మవారికి సమర్పించే చీరలు, జాకెట్ ముక్కలు సేకరించుకునే లైసెన్స్ హక్కుకు బహిరంగ వేలంపాట నిర్వహించగా దుర్గి మండలం, అడిగొప్పల గ్రామానికి చెందిన బత్తుల కోటేశ్వరరావు అందరికంటే రూ.4.46 లక్షలు హెచ్చుపాట పాడి లైసెన్స్ హక్కు దక్కించుకున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీగిరి రాజు నరసింహాబాబు తెలిపారు. స్థానిక దేవాలయములో శనివారం కారంపూడి గ్రూప్ దేవాలయాల అధికారి కృష్ణంరాజు ఆధ్వర్యంలో ఒక సంవత్సరానికి చీరలు సేకరించు కును లైసెన్స్ హక్కుకు బహిరంగ వేలంపాట నిర్వహిం చారు. గత సంవత్సరం పాట కంటే ఈ సంవత్సరం పాట ద్వారా రూ.15 వేలు ఆదాయం పెరిగిందన్నారు. కార్యక్రమంలో పాటదారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌పీఐ రిజిస్ట్రేషన్ ప్రక్రియ తనిఖీ

విశాలాంధ్ర-దుర్గి : నవరత్నాల్లో భాగంగా పేదలందరికి ఇల్లు, ఇంటి స్థలం బదలాయింపు దస్తావేజు దుర్గి సచివాలయం-1, ధర్మవరం సచివాలయాల్లో జరుగుతున్న ఎన్‌పీఐ రిజిస్ట్రేషన్ ప్రక్రియను గురజాల ఆర్డీఓ జీవీ రమాకాంత్ రెడ్డి శనివారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఎలా జరుగుతుందో డిజిటల్ అసిస్టెంట్లను అడిగి తెలుసు కున్నారు. సమయం తక్కువగా ఉండదని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. తొలుత ఆయన దుర్గిలోని కన్వర్షన్ భూమిని పరిశీలిం చారు. ఆయన వెంట డిప్యూటీ తహశీల్దార్ ఫణీంద్ర కుమార్, ఇన్‌ఛార్జ్ ఆర్ఐ జీరయ్య, వీఆర్వోలు తగరం కోటేశ్వరరావు, కిరణ్, సెక్రటరీ శివకుమార్ ఉన్నారు.

వైభవంగా ఆరాధన మహోత్సవాలు

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ చిరు మామిళ్ళ సుబ్రహ్మణ్యేశ్వర గురుస్వాముల 142వ ఆరాధన మహోత్సములు శనివారం వైభవంగా జరిగాయి. పరిసర ప్రాంతాల నుంచి భక్తులు కుటుంబ సమేతంగా గురు స్వాముల వారిని దర్శించుకున్నారు. ఉచిత మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. రాత్రికి పలు భజన, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులని ఆకట్టుకున్నాయి.

బాధితులకు రూ.5.50 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

విశాలాంధ్ర-పెదకూరపాడు : ఆపదలో ఉన్నవారికి పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అండగా నిలుస్తున్నారు. పెదకూరపాడు నియోజకవర్గానికి చెందిన నలుగురు అనారోగ్య కారణాలతో సాయం కోరగా.. వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందేలా చేశారు. పెదకూరపాడుకు చెందిన మలినేని నాగేశ్వరరావుకు రూ.1.30 లక్షలు, పెదకూరపాడు మండలం రామాపురం గ్రామానికి చెందిన బంకా కిషోర్ బాబు రూ.2.20 లక్షలు, కాశిపాడు గ్రామానికి చెందిన కొట్టంశెట్టి సతీష్ కుమార్తె చికిత్సకు రూ.90 వేలు, క్రోసూరు మండలం ఊటుకూరుకు చెందన పెరికల మేరి వేద కుమారి గుండె ఆపరేషన్ కోసం రూ.1.70 లక్షలు సీఎంఆర్ఎఫ్ నంచి మంజూరయ్యాయి. ఆ చెక్కులను ఎమ్మెల్యే లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మస్తాన్ షరీఫ్, ఎంపీపీ భాష, బి.హనుమం తరావు, బి.కోటేశ్వరరావు, నూతలపాటి వెంకటశివరావు, ఎంపీపీ కోటయ్య, పెదకూరపాడు ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, కంకణాల శివాజీ, జడ్పీటీసీ సభ్యులు కంకణాల స్వర్ణ కుమారి శివాజీ, బెల్లంకొండ భార్గవ పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను దగా చేశారు

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జగన్మోహన్ రెడ్డి మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను దగా చేశారని చెవిలో పువ్వులు పెట్టుకొని కింద కూర్చొని ముందు ఖాళీ ఇస్తరాకులు పెట్టుకొని ఎదు రుగా చేపలను చూపిస్తూ అదిగదిగో మెగా డీఎస్సీ ఇది ఇదిగో మెగా డీఎస్సీ అంటు నిర సన చేపట్టారు. కార్యక్రమంలో నియోజవర్గ టీ.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు నర్రా కిషోర్, పల్నాడు జిల్లా టీఎన్ఎస్ అధికార ప్రతినిధి వీరగంధం ప్రశాంత్, నియోజవర్గ కార్యదర్శి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు పణిదీపు వెంకట సాయి, కార్యదర్శి కాకాని బ్రహ్మ నాయుడు, కురిచేటి నాగేశ్వరరావు టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శిలు కార్యదర్శి లక్ష్మణ్, శౌరి బాబు, దొడ్డ గురు బ్రహ్మం, సీహెచ్.గోపి, పాల్గొన్నారు.

దేవస్థాన పునర్నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ కొండపైన పునర్నిర్మాణం జరుగుతున్న శ్రీ గంగా పార్వతి సమేత రామ లింగేశ్వర స్వామి నిర్మాణానికి ప్రముఖ పారిశ్రామికవేత్త స్పిన్నింగ్ మిల్ అధినేత దండే బ్రహ్మానందం శంకుస్థాపన రోజు చేసిన వాగ్దానంలో భాగంగా శనివారం విను కొండ పట్టణ అభివృద్ధి సేవా సంఘం గౌరవ కమిటీ సభ్యులకు 25 లక్షల రూపాయల చెక్కును ప్రత్యేకంగా వారి వద్దకు పిలిచి ఇవ్వడం జరిగింది. వారు మాట్లాడుతూ ఎంతో పురాతనమైన దేవాలయంలో మాకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పెండ్యాల పుల్లారావు, అధ్యక్షులు పులిపాటి రామారావు, సెక్రటరీ జాజుల మాల్యాద్రి, ట్రెజరర్ రెడ్డి నగేష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ గంధం బాలిరెడ్డి, మొలక రామ తులసి రెడ్డి, దండు చెన్నయ్య, జాగర్లమూడి సుబ్బారావు, కన్నెగండ్ల అనంత కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

సీట్ల ఎంపికలో సీఎం జగన్ చేస్తున్నది అసలైన సామాజిక న్యాయం

విశాలాంధ్ర-పెదకూరపాడు : అభ్యర్థుల ఎంపికలో సీఎం జగన్‌మోహన్ రెడ్డి సామాజిక న్యాయం పాటిస్తున్నారని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. నరసరావుపేట పార్లమెంట్ ఇన్‌ఛార్జ్‌గా మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌ని నియమించడంపై ఎమ్మెల్యే పెదకూరపాడులో శనివారం విలేఖరుల సమా వేశం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థిగా అనిల్ కుమార్ యాదవ్‌ని నియమించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఇన్నాళ్లు రాజకీయ పార్టీలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ లను ఓటు బ్యాంకుగా వాడుకున్నాయన్నారు. కానీ సీఎం జగన్ మాత్రం వారికి రాజ్యాధికారం అందేలా చేస్తూ.. సముచిత స్థానం కల్పించారన్నారు. నరసరావుపేట పార్లమెంట్ స్థానంలో ఇప్పటివరకు అగ్రవర్ణాల వారే పోటీ చేశారని. ఇప్పుడు సీఎం చరిత్రను తిరగరాశారన్నారు. వచ్చే ఎన్నికల్లో నరసరావుపేట ఎంపీగా అనిల్ కుమార్ యాదవ్‌ని గెలిపించడంతో పాటు పల్నాడు జిల్లాలో ఏడు అసెంబ్లీ స్థానాల్లో గెలిచి సీఎం వైఎస్ జగన్‌కి బహుమతి ఇస్తామన్నారు. తమకు వ్యక్తుల కంటే పార్టీ ముఖ్యమని.. పార్టీని వీడిన వాళ్ల గురించి ఆలోచిం చబోమని స్పష్టంచేశారు. కార్యక్రమంలో ఎస్కే మస్తాన్ షరీఫ్, భాష, అత్తిమల రాజశేఖర్, ఎంపీపీ కోటయ్య, నూతలపాటి వెంకట శివరావు, కంకణాల స్వర్ణకుమారి శివాజీ పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి విజేతలకు బహుమతుల ప్రధానం

విశాలాంధ్ర-వినుకొండ: వినుకొండ పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం నందు శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో, జిల్లా స్థాయిలో కబడ్డీ పోటీలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మాట్లా డుతూ, దేశంలోనే మెట్టమెదటిసారి ఆటల పండుగను తీసుకొచ్చిన ప్రభుత్వం వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అని తెలిపారు. యువత ఆటల్లో రానించే విధంగా వారికి ప్రభుత్వం తరపున ఇలాంటి పోటీల ద్వారా వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఆటల వలన శరీర వ్యాయామం కలిగి అరోగ్యం మెరుగుపడేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా మట్టిలోని మానిక్యాలను వెలికి తీసి క్రీడల్లో ప్రపంచ స్థాయికి ఎదిగేందుకు వీలు కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో సంభంధిత శాఖ అధికారులు, నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవా నాయక్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: గుంటూరులోని సి.ఆర్ నగర్ (చంద్ర రాజేశ్వరరావు నగర్) కు చెందిన ఎస్టీ నాయకులు యన్. దేవా నాయక్ పై శుక్రవారం రాత్రి 26వ డివిజన్‌కు చెందిన కార్పొరేటర్ భర్త బ్రహ్మారెడ్డి అనుచరులు వారి నివాసం వద్దకు వచ్చి కత్తులు, రాడ్లు, కర్రలు, రాళ్లు, ఇతర మరణ ఆయుధాలతో ఇద్దరి కుమారులు, భార్యపై కూడా దాడి చేశారని ఏపీ గిరిజన సంఘ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి. శ్రీను నాయక్ ఆరోపించారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. శ్రీను నాయక్ మాట్లాడుతూ భార్య కార్పొరేట్ అయితే భర్త పెత్తనం ఎక్కువైపోయిందని గ్రావెల్ మాఫియాను పెంచి పోషించడమే కాకుండా భూ కబ్జాలకు పాల్పడుతున్నారని ఇటువంటిపై ప్రశ్నిస్తున్న దేవా నాయక్ కుటుంబ సభ్యులపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. బ్రహ్మారెడ్డి, వారి అనుచరుల పైన హత్యాయత్నం కేసుతోపాటు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసు వారు అలా చేయని పక్షంలో జాతీయ ఎస్టీ కమిషన్, తోపాటు జాతీయ మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయించడమే కాకుండా న్యాయ పోరాటం చేయడానికి వెనుకడుగు వేయబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో దేవా నాయక్ కుటుంబ సభ్యులతో పాటు పలువురు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

అసిస్ట్ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా

విశాలాంధ్ర-చిలకలూరిపేట: చిలకలూరిపేట నందలి అసిస్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆవరణములో శనివారం మెగా జాబ్‌మేళా నిర్వహించారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం ఏర్పాటు చేసిన ఈ మెగా జాబ్ మేళా సీడప్, స్కిల్స్‌నైస్ సహకారంతో నిర్వహించారు. జాబ్ మేళా కు 250 మంది యువతీ యువకులు పాల్గొన్నారు. అందులో నుండి 160 మందిని వివిధ కంపెనీలు ఎంపిక చేసుకొని ఆఫర్ లెటర్స్ అందజేశారు. కార్యక్రమంలో అసిస్ట్ డైరక్టర్ జాష్టి రంగారావు, అసోసియేట్ డైరక్టర్లు జాష్టి కృష్ణ హరీష్, జె విష్ణుప్రియ, మూర్తి, జి సూర్యనారాయణ, డిప్యూటీ డైరెక్టర్లు పి రవిబాబు, ఎంవీ రామారావు, అసిస్ట్ సిబ్బంది, కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్నికల వేల డీఎస్సీ అంటూ ముఖ్యమంత్రి మోసం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి దురుద్దేశ్యంతో మెగా డీఎస్సీ అంటూ నిరుద్యోగ యువతను మోసం చేస్తున్నారని ప్రత్తిపాడు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బుర్ల రామాంజనేయులు అన్నారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. రామాంజనేయులు మాట్లాడుతూ గతంలో టీడీపీ హయాంలో చంద్ర బాబు వేలాది డిఎస్సి పోస్టులు భర్తీ చేస్తే... నేడు వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉపా ధ్యాయ ఉద్యోగాలు కోతలుపెట్టి కేవలం 6100 పోస్టులు ప్రకటించడం సిగ్గుమాలిన చర్య అని పేర్కొన్నారు. టిడిపి హయాంలో రాష్ట్రాన్ని పెట్టుబడులకు హబ్ గా మార్చితే... జగన్ రెడ్డి రాష్ట్రాన్ని గంజాయికి హబ్ గా మార్చారన్నారు. ఏపీ పెట్టుబడుల్లో ప్రథమ స్థానంలో ఉంటే నేడు గంజాయి రవాణాలో ప్రథమ స్థానంలో ఉంద న్నారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ లోనే ఉండటం జగన్ రెడ్డి అరాచక పాలనకు నిదర్శనమని అన్నారు. రాబోయే ఎన్ని కల్లో టీడీపీ జనసేన కూటమి విజయం సాధిస్తుందని తెలిసి వైసీపీ నేతల గుండెల్లో వణుకు పుడుతుందని ఎద్దేవాచేశారు. కార్యక్రమంలో వేల్పూరి అంజయ్య పాల్గొన్నారు.

13 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-తాడేపల్లి: మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని సీతానగరం విజయ కిలాద్రి దివ్య క్షేత్రంపై ఫిబ్రవరి 13 వ తేదీ నుండి 18 వరకు 7వ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు త్రిదండి అహోబిళ రామానుజ జీయర్ స్వామి తెలిపారు. శనివారం సాయంత్రం చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ మదుభయ వేదాంతాచార్య పీఠం ఆధ్వర్యంలో విజయ కీలాద్రి దివ్య క్షేత్రంలో జరగనున్న ఈ వార్షిక బ్రహోత్సవాలను త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి ప్రారంభిస్తారని తెలిపారు. చిన్న జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఆరు రోజులపాటు బ్రహ్మోత్సవాలు జరుగుతాయిని అన్నారు. ప్రతిరోజు సుప్రభాత సేవ, విశేష హెూమాలు, నిత్య పూర్ణాహుతి, శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ, తీర్థ ప్రసాద గోష్టి తదితర కార్యక్రమాలు వేద పండితులచే జరుగుతాయిని అన్నారు. 15న సామూహిక లక్ష్మీనారాయణ పూజ, 16న గరుడ వాహనంపై వేలాదిమంది భక్తులచే విజయకీలాద్రిలో గిరి ప్రదక్షిణ జరుగుతాయిని అన్నారు. అనంతరం వార్షికోత్సవ బ్రౌచర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆశ్రమ నిర్వాహకులు పురాణం వెంకటాచార్యులు, మధుసూధనా చార్యులు, విజయ డైరీ చలసాని ఆంజనేయులు, రఘునాధచార్యులు, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

తొలిసారిగా జీజీహెచ్‌లో న్యూరో సర్జరీ విభాగం అరుదైన శస్త్ర చికిత్స

- పోకిరి సినిమా చూపించి పేషంట్‌కు శస్త్ర చికిత్స

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్) ఆసుపత్రిలో న్యూరో సర్జరీ వైద్యులు పేషంట్‌కు పోకిరి సినిమా చూపిస్తూ అరుదైన అత్యంత క్లిష్టమైన శస్త్ర చికిత్సను చేసినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం న్యూరాలజీ సెమినార్ హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు తెలియజేశారు. అనంతరం సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ మండలం ఐలాపురం గ్రామానికి చెందిన పండు (48సంవత్సరాలు) జనవరి 2వ తేదీన అపస్మారక స్థితిలో జీజీహెచ్‌కు వచ్చారు. కుడి కాలు, కుడి చేయి బలహీన పడటంతో న్యూరో సర్జరీ ఓపీకి సిఫార్సు చేశారు. ఆ ఆపరేషన్ చేయాలంటే పేషంట్ మెలకువగా ఉన్నప్పుడు..కదులుతున్నప్పుడు ఆపరేషన్ చేశారని సూపరింటెండెంట్ తెలిపారు. ఆపరేషన్‌కు సహకరించి ముందుకు రావడంతో పేషంట్ అభిమాని హీరో మహేష్ బాబు నటించిన పోకిరి సినిమా చూపిస్తూ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. అరుదైన ఆపరేషన్ చేసిన న్యూరో సర్జరీ వైద్య బృందానికి, మత్తు వైద్యుల బృందానికి సూపరింటెండెంట్ అభినందనలు తెలియజేశారు.

కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: చిలకలూరిపేట పట్టణంలోని కాలనీలలో మౌలిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరి పేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని 11వ వార్డు క్రీస్తుకాలనీ, రూత్ డైకిమెన్ నగర్‌లలో మల్లెల రాజేష్‌నాయుడు శనివారం మునిసిపల్ ఛైర్మన్ షేక్ రఫానీ, కౌన్సిలర్ మానుకొండ మాధవిలత, నాయకులతో కలసి పర్యటించారు. క్రీస్తుకాలనీలో సైడ్ డ్రైన్స్ లేక ఇబ్బందులు పడుతున్నామని స్థానిక ప్రజానీకం రాజేష్ దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా రూత్ డైకిమెన్ నగర్‌లో సబ్ స్టేషన్ వద్ద పూర్తిగా దెబ్బతిన్న కల్వర్టుతో రాకపోకలు స్తంభించడంతోపాటు సైడ్ డ్రైన్లు లేక ఇబ్బందులు పడుతున్నామని స్థానిక ప్రజలు తెలియజేశారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను యుద్ధప్రాతిపధికన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్ర మంలో మునిసిపల్ కమిషనర్ సీహెచ్.గోవిందరావు, డీఈ తోట వెంకటరమణ, వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లి వెంకటరెడ్డి మానుకొండ అక్కిరెడ్డి, శేషిరెడ్డి, పంగులూరి వెంగళరాయుడు, సాతులూరి కోటి, వడ్లాన అలెగ్జాండర్, దార్ల ఏలియా పాల్గొన్నారు.

మంగళగిరి తహశీల్దార్ జీవీ రాంప్రసాద్ బదిలీ

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి తహశీల్దార్ జీవీ రాంప్రసాద్ బదిలీ అయ్యారు. మంగళగిరి నూతన తహశీల్దార్‌గా వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. ఇప్పటివరకు తహశీ ల్దార్‌గా పనిచేసిన రాంప్రసాద్ టూరిజం విభాగానికి బదిలీ అయ్యారు. 2019 ఫిబ్రవరి నెలలో మంగళగిరికి తహశీల్దార్‌గా వచ్చారు. ఎన్నికల అనంతరం కొద్ది నెలలకు కరోనా మొదటి వేవ్ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో ఆయన కొవిడ్-19 ఇన్సిడెంట్ కమాండర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహించారు. కరోనా వ్యాప్తిని అదుపు చేసేందుకు ఆయన చేసిన కృషి ఫలితాలిచ్చింది. ఆసు పత్రుల్లో బెడ్లు దొరక్క ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆయన దృష్టికి తీసుకువెళ్తే వారికి ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి బెడ్లు కేటాయింపచేసి ఉదారతను చాటుకున్నారు.

38 వేలకు పైగా ఇళ్ల పట్టాల పంపిణీ: నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా నివేశన స్థలాలు మంజూరు చేశారు. దీనికి సంబంధించి సుమారు 38,500 మంది పేదలకు పంపిణీ చేసిన ఇళ్ల స్థలాల మంజూరు పట్టాలపై రాంప్రసాద్ సంతకం చేసి రికార్డు సృష్టించారు. రెడ్ క్రాస్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులుగా ఆయన సేవలందిస్తున్నారు. ఆయా సేవలకు గాను గవర్నర్ చేతుల మీదుగా రాంప్రసాద్ అవార్డును అందుకున్నారు. మరో రెండు అవార్డులకు కూడా ఎంపికయ్యారు.

వైసీపీ పార్టీ విజయానికి నాయకులు కృషి చేయాలి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: రానున్న ఎన్నికల దృష్ట్యా మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పార్టీ విజయానికి కృషి చేయాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే మాజీ మంత్రి తాడికొండ సమన్వయకర్త మేకతోటి సుచరిత సూచించారు. మండలంలోని వేమవరం, కండ్రిక, 113తాళ్ళూరు గ్రామాల్లో శనివారం నాయకులు, కార్యకర్తలతో పరిచయ వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సుచరిత మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ నూతన సంక్షేమ పథకాలను ప్రజలకు కల్పించిన మహా నాయకుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డన్నారు. కార్యక్రమానికి వేమవరంలో వైఎస్సార్, మాజీ సర్పంచ్ బ్రహ్మారెడ్డి విగ్రహాలకు నాయకులతో కలిసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపిపి షేక్. షహెలా నర్గీస్, జడ్పిటిసి దాసరి కత్తిరేణమ్మ, మాజీ జడ్పిటిసి నన్నం సునీత, మండల పార్టీ అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి, సర్పంచ్ మున్నంగి శివకుమారి, అప్పిరెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

మీరు అనుకున్నది సాధించేయండి: ఇండియన్ ఫిల్మ్ యాక్టర్ కిరణ్

విశాలాంధ్ర-గుంటూరు : ఉత్సాహం ఉరిమింది. క్రీడా సంద్రంలో యువత తడిసి ముద్దయింది. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి అదరహో అనిపించారు. కళాకారుల సందడి, క్రీడాకారుల అత్యుత్తమ ప్రదర్శనలతో చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ మరోసారి ఆటల మైదానంలో తనదైన ముద్రను చాటుకుంది. యూనివర్సిటీలో మూడు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి మహోత్సవం శనివారం ఘనంగా ముగిసింది. ఆటల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు ట్రోఫీలను, రూ.15 లక్షల నగదు బహుమతులను అందజేశారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇండియన్ ఫిల్మ్ యాక్టర్ కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ విద్యార్థులందరూ మీ జీవితంలో ఏమవ్వాలనుకుంటున్నారో అది సాధించేయండని అన్నారు. ఎప్పుడూ పాజిటివ్‌గా ఆలోచిస్తూ... వీలైనంత వరకు పక్క వాళ్లతో సంతోషంగా గడపడానికి ప్రయత్నించాలన్నారు. ఇండియన్ నేషనల్ క్రికెట్ టీమ్ మాజీ సెలక్టర్, క్రికెటర్ ఎమ్మెస్కే ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థికి జీవితంలో నిర్దిష్టమైన లక్ష్యం ఉండాలని, దాని సాధించేంతవరకు అవిశ్రాంతంగా కష్టపడాలని అన్నారు. మారుతున్న జీవనశైలిలో ప్రతి ఒక్క విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలంటే ఏదో ఒక క్రీడలో మక్కువ చూపించాలని పిలుపునిచ్చారు. మహోత్సవ్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన క్రికెట్ చాంపియన్‌షిప్‌లో తిరుపతి ఎస్వీ కాలేజీ విజేతగా నిలిచి రూ.50 వేల నగదు బహుమతి సాధించింది. రన్నరప్‌గా కేఎల్‌యూ, మూడో స్థానంలో ఎస్ఆర్ఎమ్-ఏపీ జట్లు నిలిచాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జింఖాన ఆడిటోరియంలో 'టీఎన్ఏఐ రాష్ట్ర సమావేశం'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు మెడికల్ కళాశాల ప్రాంగణంలోని జింఖాన ఆడిటోరియంలో 'ద ట్రెయిన్డ్ నర్సెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ (టీఎన్ఏఐ) బ్రాంచ్ ఆధ్వర్యంలో ఈ నెల 4న 'నర్సింగ్ వితౌట్ బోర్డర్స్ ఎక్స్‌ప్లోరింగ్ గ్లోబల్ ఆపర్చ్యునిటీస్' అనే అంశంపై రాష్ట్ర సమావేశం జరుగుతుందని టీఎన్ఏఐ ఏపీ బ్రాంచ్ సెక్రటరీ ప్రొఫెసర్ కె.సుశీల పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం సాయంత్రం గుంటూరు పట్టణంలోని ఓ హోటల్‌లో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అనంతరం ప్రొఫెసర్ కె.సుశీల మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ విద్యార్థినులు మన దేశంలోనే కాకుండా ఇతర దేశాల్లోనూ ఉన్న అవకాశాలను ఎలా అందిపుచ్చుకోవాన్న అంశాలు తెలియజేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏపీ ఎన్ఎంసీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ సీఈఓ డాక్టర్ వినోద్ కుమార్‌తో ఎంఓయూ కుదుర్చుకో నున్నట్లు పేర్కొన్నారు. పోస్టర్ ఆవిష్కరణలో ఏపీ టీఎన్ఏఐ ఎగ్జిక్యూటివ్ టీమ్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ సీఆర్ షంషీర్ బేగం, ట్రెజరర్ ప్రొఫెసర్ బి.అనంతమ్మ, చైర్‌పర్సన్ ఆఫ్ నర్సింగ్ ఎడ్యుకేషన్ డి.ఉషా ప్రసన్న బేగం, చైర్‌పర్సన్ ఆఫ్ ప్రోగ్రామ్ కమిటీ కెవీ శ్రీదేవి, కె.పద్మావతి పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రీడా పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఎన్టీఆర్ స్టేడియంలో ఆడుదాం ఆంధ్రా జిల్లా స్థాయి క్రీడా పోటీల ముగింపు, విజేతలకు శనివారం జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజకుమారి, కమిషనర్ కీర్తీ చేకూరి, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల సహాయ కార్పోరేషన్ చైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్, రాష్ట్ర కుమ్మరి, శాలివాహన కార్పోరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తంతో కలసి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలోను ప్రతిభ చూపి జిల్లాకు పేరు తీసుకురావాలని క్రీడాకారులకు బెస్ట్ విషస్ తెలుపుతున్నామన్నారు. జిల్లా క్రీడా అంబాసిడర్స్ జి నిత్య సంతోష్ (జిమ్నాస్టిక్స్), ఎన్ రవి బాబు (బాడీ బాల్డింగ్), రామకృష్ణ సాకేత్ (క్యారెమ్స్), వి భార్గవి (సైకలింగ్), బాలజీ నాయక్ (వాలిబాల్)ను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా క్రీడాప్రాధికార సంస్థ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో శ్రీకర్, డిప్యూటీ కలెక్టర్ (ట్రైనీ) కె. స్వాతి, పాల్గొన్నారు.

దోషులను వెంటనే శిక్షించాలి

విశాలాంధ్ర-దుర్గి : విశాఖ జిల్లా కొమ్మాది తహశీల్దార్ రమణయ్యను గుర్తు తెలియని దుండగులు అర్ధరాత్రి ఆయన ఇంట్లోకి చొరబడి రాడ్లతో విచక్షణా రహితంగా దాడి చేయగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీనికి నిరసనగా శనివారం దుర్గి తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది కార్యాలయం వద్ద భోజన విరామం సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. దోషులను వెంటనే గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డిప్యూ టీ తహశీల్దార్ ఫణీంద్రకుమార్, ఇన్‌ఛార్జ్ ఆర్ఐ జీరయ్య, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు నిర్మల, రత్నకుమార్, వీఆర్వో రంగారావు ఉన్నారు.

శ్రీచక్ర సిమెంట్స్‌కు ప్రభుత్వ ప్రశంసాపత్రం



విశాలాంధ్ర-కారంపూడి : మండలంలోని నరసింహపురికాలనీ నందు ఉన్న శ్రీచక్ర సిమెంట్స్ కర్మాగారానికి ప్రశంసాపత్రాన్ని ప్రభుత్వం శనివారం అందించింది. సిమెంట్ కర్మాగారము ఎండి విజయ్‌కుమార్ మాట్లాడుతు సిమెంట్స్ తయారీలో నాణ్యతా ప్రమా ణాలు పాటించినందుకు గాను శ్రీచక్ర సిమెంట్స్‌కు భారతీయ ప్రమాణాల సంస్థ ప్రశంసాపత్రాన్ని అందించిందని విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె. శ్రీరామ్, కర్మాగారం సెక్యురిటీ ఆఫీసర్ లింగమూర్తి పాల్గొన్నారు.

మరణించిన స్నేహితుడి కోసం రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-విజయపురిసౌత్: గత ఏడాది మే 9న రోడ్డు ప్రమాదంలో గుంటి ప్రతాప్ మరణాన్ని మరచిపోలేని అతని స్నేహితులు శనివారం విజయపురిసౌత్‌లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రతాప్ జయంతి రోజున నిర్వహించిన ఈ కార్యక్రమంలో 40 మంది రక్తదానం చేశారు. అనంతరం కేక్ ను కట్ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టి.రాహుల్, రేవంత్, నాగయ్య, కానిస్టేబుల్ విజయ్, సందేశ్, రాజు, సాయి రంగా, ఓంకార్, లారెన్స్, సాయి, దీపక్, రాజేష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

పానీ పూరి బండిపైకి దూసుకెళ్లిన కారు

విశాలాంధ్ర-రెంటచింతల: కానుక మాత తిరునాళ్ల సందర్భంగా బతకడానికి వచ్చినపానీ పూరి బండి పైకి ఓ కారు దూసుకెళ్లిన సంఘన మండల కేంద్రమైన రెంట చింతలలోని పోలీసు స్టేషన్ రోడ్డులో శనివారం సంభవించింది. రాజస్థాన్ రాష్ట్రంలోని జాలోర్కు చెందిన అజయ్ కుమార్ దాచేపల్లి నుండి వచ్చి పానీపూరి బండి పెట్టుకుని వ్యాపారం చేస్తున్నారు. ఈ క్రమంలో తిరునాళ్ల సందర్భంగా రెంటచింతలకు వచ్చి స్టేషన్ రోడ్డులో పానీ పూరీ విక్రయిస్తున్నాడు. శనివారం ఉదయం వేగంగా వచ్చిన కారు బండి మీదకు దూసుకెళ్లి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో రాధిక అలియాస్ ఫ్రాన్సీ, కృతజ్ఞ అనే వారితో పాటు తమ్ముడైన ప్రిన్సు గాయాలయ్యాయి. స్థానికంగా చికిత్స చేస్తున్నారు.

నీటి కోసం గ్రామ సచివాలయం ముట్టడి

విశాలాంధ్ర-దుర్గి: నీటికోసం మహిళలు దుర్గి గ్రామ సచివాలయాన్ని శనివారం ముట్టడించారు. నీటి సమస్యను పరిష్కరించాలని పాత ఎస్సీ కాలనీ మహిళలు సర్పంచ్ రాయపాటి మాణిక్యాన్ని నిలదీశారు. నీటి సౌకర్యం కల్పిస్తానని సర్పంచ్ హామీ ఇవ్వడంతో మహిళలు వెనుదిగిరి పోయారు.

విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణ కలిగి ఉండాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల పరిధిలోని 75 తాళ్లూరు శ్రీ వివేకానంద విద్యానికేతన్‌లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సైకాలజిస్ట్ ప్రత్యూష సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ కలిగి ఉంటే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని అన్నారు. ప్రతి ఒక్కరూ కలసికట్టుగా ఉంటూ సోదర భావం కలిగి ఉండాలని స్వామి వివేకానంద సూచనలతో మెలగాలని ఆయన కోరారు . ముఖ్యంగా విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. వివేకానంద విద్యాసంస్థల చైర్మన్ దుర్గా ప్రసాద్ రాజు, ఎంఈఓ ఏకుల ప్రసాదరావు మాట్లాడుతూ బాగా చదువుకుంటే జ్ఞానం పెరిగి విద్యావంతులై ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని క్రమశిక్షణతో కూడిన విద్య అలవర్చుకోవడం ద్వారా గొప్ప గొప్ప అవకాశాలు లభిస్తాయని అన్నారు. వివేకానంద విద్యాసంస్థ ప్రిన్సిపల్ శిరీష, వీరబాబు, లక్ష్మణ రాజు, ఎంపీటీసీ అల్లం భవాని, గ్రామ సర్పంచ్ భూతం నరసయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశ్వ సాయి జూనియర్ కళాశాల వారి ఆధ్వర్యంలో స్కాలర్షిప్ టెస్ట్

విశాలాంధ్ర-వినుకొండ: వినుకొండ ప్రాంత ప్రజలకు అత్యుత్తమ ఇంటర్మీడియట్ విద్యను అందిస్తూ ఐఐటి నీట్ ఎంసెట్ మరియు ఇంటర్మీడియట్ విద్యా బోధన యందు స్థాపించిన మొదటి సంవత్స రం నుంచి టౌన్ ఫస్ట్ సాధిస్తున్న ఏకైక విద్యాసంస్థ విశ్వ సాయి జూనియర్ కళాశాల వీరి ఆధ్వర్యంలో శనివారం ఆదివారం మరియు తిరిగి ఫిబ్రవరి 11 2024 ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు స్కాలర్షిప్ టెస్టు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షకు హాజరాగ విద్యార్థులు ఉదయం 9 గంటల 30 నిమిషాలకు లాయర్స్ స్ట్రీట్ నందు గల విశ్వసాయి జూనియర్ కళాశాల ప్రాంగణానికి రావలసిందిగా తెలియ జేశారు. ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షలు సిద్ధమవుతున్న విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులు. ఈ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కళాశాల ఫీజునందు రాయితీ ఇవ్వటం జరుగుతుందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ యడవల్లి శ్రీనివాస శర్మ మరియు ప్రిన్సిపాల్ శ్రీవల్లి పావని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొనడం జరిగినది.

డ్వాక్రా రుణాల చెల్లింపులలో యానిమేటర్ చేతివాటం



విశాలాంధ్ర-శావల్యాపురం: వీవోలో నెలవారీ తీసుకున్న రుణానికి కంతు చెల్లిస్తున్నాం, అయితే యానిమేటర్లు లావాదేవీల తీర్మానం పుస్తకాల్లో కట్టిన కంతు రాస్తూ బ్యాంక్‌లో మాత్రం కంతు జమ చేయకుండా యానిమేటర్లు అక్రమాలకు పాల్పడుతూ మహిళలను నిలువునా మోసం చేస్తున్నారని, యానిమేటర్ల పనితీరును పర్యవేక్షణ చేయాల్సిన సీసీలు వారితో కుమ్మక్కై అక్రమాలకు మరింతగా ప్రోత్సహిస్తున్నారని సీపీఎం మండల కార్యదర్శి కేవీఆర్ మోహన్ చంద్ అన్నారు. మండల కేంద్రం శావల్యాపురంలోని సీపీఎం కార్యాలయంలో శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. మోహన్ చంద్ మాట్లాడుతూ శావల్యాపురంలోని శ్రీరామ మహిళా గ్రూపులో సభ్యులుగానున్న తన భార్య రత్నకుమారి వివో పొదుపులో రూ.లక్ష రుణాన్ని తీసుకొని నెలకు రూ. 5వేల చొప్పున ప్రతి నెలా చెల్లించు కొంటూ వచ్చిందని, చివరి 3నెలలు తాము చెల్లించిన నగదును యాని మేటర్ ముట్లూరి రాణి ఈవో పొదుపు ఖాతాలో జమ చేయకుండా సొంతానికి వాడేసుకొని పుస్తకంలో మాత్రం చెల్లించినట్లుగా రాసిందని తెలిపారు. రెండోసారి కూడా నాలుగు కిస్తీలు పొదుపులో జమచేయలేదని, దానికి తోడు తాము తీసుకొన్న రుణాన్ని సక్రమంగా చెల్లించడం లేదని గ్రూపు సభ్యుల వద్ద అసత్య ప్రచారం చేసిందని అన్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి రుణాలు చెల్లింపుల్లో జరుగుతున్న అక్రమాలపై విచారణ చేపట్టి నిందితులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.